ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

తహసిల్ ఆఫీస్‌లో రోహిత్‌సింగ్

బచ్చన్నపేట, మార్చి 18 : ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక తహసిల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. సాల్వాపూర్‌లోని ప్రభుత్వ భూమి 147 సర్వే నంబర్‌పై పలు వివరాలను ఆయన తహసీల్దార్ ప్రకాశ్‌రావుతో అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వే నంబర్‌లో మొత్తం ఎంత భూమి ఉందో ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలన్నారు. చుట్టుపక్కల భూములున్న రైతులకు నోటీసులు అందించి ప్రభుత్వ భూమి ఇంచు కూడా ఇతరులు ఆక్రమించకుండా చూడాలన్నారు. అధికారులు నిబద్ధతో పని చేయాలని ఆయన సూచించారు. రైతు సమస్యల పరిష్కారానికి అధికారులు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ ఫణికిశోర్, ఆర్ఐ శ్రీనివాస్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

జనగామ చౌరస్తా, మార్చి 18 : ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ థియరీ వార్షిక పరీక్షలు మంగళవారం జిల్లాలో ప్రశాంతంగా కొనసాగాయి. పదో రోజు జిల్లాలోని 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన ఫిజిక్స్, ఎకనామిక్స్ పేపర్-2 పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4238 మంది హాజరుకావాల్సి ఉండగా, 4137 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. 101 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 97.62 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఐదుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ సక్సెస్ కిట్స్ ఇస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ సక్సెస్ కిట్స్ పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18 : మండలంలోని చాగల్లు జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు వర్ధిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ సక్సెక్ కిట్లను అందించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధిని ఫౌండేషన్ చైర్మన్ తన్నీరు రమేశ్, సభ్యులు ఇల్లందుల విజయ్, సౌదరపల్లి సంపత్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు రమేశ్ మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు వార్షిక పరీక్షలపై ఆందోళన చెందకుండా ప్రశాంతంగా రాసి 10 జీపీఏ సాధించాలని కోరారు. ఫౌండేషన్ బాధ్యులు ఎండీ హఫిజ్, కొర్ర వెంకటేశ్ నాయక్, ఇల్లందుల రాజు, ఐలపాక శ్రీనివాస్, పొన్న రాజేశ్, ఉపాధ్యాయులు కొల్లూరు ప్రకాశం పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలలో వర్ధిని ఫౌండేషన్ నేతృత్వంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందించారు. ఇల్లందుల విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్సై సరిపురం నవీన్‌కుమార్ విద్యార్థులకు వీటిని అందజేశారు. ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధిని ఫౌండేషన్ సభ్యులు తన్నీరు రమేశ్, హఫీజ్, సౌదరపల్లి సంపత్‌రాజ్, కొర్ర వెంకటేశ్‌నాయక్, ఇల్లందుల రాజు, ఐలపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

జఫర్‌గఢ్, మార్చి 18 : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం నాయకుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లి(జీ), సాగరం, తీగారంలో సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ షబానా, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. తమ్మడపల్లి(జీ) గ్రామంలో మిషన్ భగీరథ నీరు తక్కువ వస్తుండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి(జీ) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, నాయకులు నక్క యాకయ్య, ముక్కెర రాజు, నర్సింగోజు రాజు, పిన్నింటి సమ్మయ్య, రాపర్తి రజిత, పిన్నింటి శ్రీరాములు, ముడికొమురయ్య, వడ్లకొండ రాజు, అన్నెపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్‌రూం'లకు కరెంట్ కట్

- ప్రజా పాలనలో కరెంట్ బందేనా?
- విద్యుత్ అధికారుల ఓవరాక్షన్‌పై బాధితుల ఆగ్రహం

కరెంట్ సరఫరా నిలిపివేసిన డబుల్ బెడ్రూం కాలనీ

పాలకుర్తి, మార్చి 18 : ప్రజాపాలన.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా.. పేదల ఇళ్లకు కరెంట్ కట్ చేయడమే ఇందిరమ్మ రాజ్యమా.. అని పలువురు ప్రజలు అధికారులను ప్రశ్నించారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని దర్దేపల్లిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఏడాదిన్నర నుంచి లబ్ధిదారులు డబుల్ బెడ్‌రూంలలో ఉంటూ జీవనం గడుపుతున్నారు. ప్రభుత్వమే లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లను అమర్చి విద్యుత్ సరఫరా చేసింది. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో మాత్రం డబుల్ బెడ్రూం కాలనీకి మొత్తం విద్యుత్ అధికారులు ఓవరాక్షన్‌తో కరెంట్ కట్ చేశారు. మంగళవారం ఉదయం 8 గంటలకు కాలనీకి వెళ్లి బిల్లులు చెల్లిస్తారా.. లేదా కరెంట్ కట్ చేస్తామని బెదిరిస్తూ కాలనీ మొత్తానికి కరెంట్ కట్ చేశారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధితులు బోరున విలపించారు. అసలు తాము కట్టాల్సిన బిల్లు ఎంత..?, ఎందుకు కరెంట్ కట్ చేస్తున్నారని బాధితులు ప్రశ్నించారు. కాలనీ మొత్తంలో కేవలం ముగ్గురు లబ్ధిదారులు మాత్రమే గతం లో ఇప్పుడు కలిసి రూ.8వేలు, 9వేలు, 10వేల బిల్లులు బకాయి ఉన్నారని తెలిపారు. మిగతా 37 మంది లబ్ధిదారులు కేవలం రూ. 300, రూ..700 ఇలా వందల రూపాయల్లో మాత్రమే బకాయిలున్నారని తెలిపారు. ఇంకొందరు బిల్లులు మొత్తం చెల్లించినా కరెంట్ ఎందుకు కట్ చేశారని విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. గత పదేళ్ల పాలనలో అధికారులు ఇంత దురుసుగా ప్రవర్తించలేదని వాపోయారు. మా ఇండ్లకు కరెంట్ కట్ చేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని కోరారు.

విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలి..

మా కాలనీలో కేవలం ముగ్గురికి మాత్రమే ఎక్కువ బిల్లు ఉన్నది. మిగతా వారందరికీ కేవలం రూ.200, 300, 600తోపాటు రూ.1000, రూ.1500 బిల్లు దాటలేదు. కాలనీలోని ఇంకొంతమందికి కరెంట్ బిల్లు కట్టారు. విద్యుత్ అధికారులు ఓవరాక్షన్ చేసి కాలనీ మొత్తానికి కరెంట్ కట్ చేశారు. ఇదేంటని అడిగితే మాకు పై నుంచి ఉన్నతాధికారులు చెప్పారు. అంతే కట్ చేస్తాం. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరిస్తున్నారు. విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలి.

– జలగం కృష్ణ, బాధితుడు

మా పేరు మీద కరెంట్ మీటర్ లేదు ..

మాకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చింది. ఇండ్లు ఇచ్చారు కానీ, ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదు. జీరో కరెంటు బిల్లు క్వార్టర్ నంబర్ మీద వస్తున్నది. మా పేరుమీద కరెంట్ మీటరు లేదు.. కానీ, మేము కరెంట్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ అధికారులు ఉదయం 8 గంటల నుంచి విద్యుత్‌ను కట్ చేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే బిల్లులు కట్టాలని బలవంతం చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే తక్షణమే స్పందించి కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

– జలగం కల్యాణి, బాధితురాలు

ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థానం అధిరోహించాలి : కలెక్టర్

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలందిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 18 : దివ్యాంగులైన విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అలీంకో సంస్థ సహకారంతో విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 66 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. దివ్యాంగులైన పిల్లలను వారి తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పే గురువులు అన్ని రంగాల్లో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ రామరాజు, ఏఎంవో శ్రీనివాస్, జీసీడీవో గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పాలకుర్తి, మార్చి 18: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని డీఏలు చెల్లిస్తామని, పీఆర్‌సీ ప్రకటిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయకపోవడం బాధాకరమని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి ఆశోక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగులకు నెలనెలా వేతనాలు ఇవ్వడమే కష్టం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఏల బకాయిలు చెల్లించకుంటే ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. హామీలపై పునరాలోచించాలని కోరారు.

రేపు రైతు సమస్యలపై దేవరుప్పలలో మహాధర్నా

- బీఆర్ఎస్ నేతృత్వంలో నిరసన
- హాజరుకానున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత పల్లా సుందర్‌రాంరెడ్డి

దేవరుప్పుల, మార్చి 18: సాగునీరందక యాసంగిలో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 20న మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులతో మహాధర్నా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనంతో దేవాదుల రిజర్వాయర్ల నుంచి కాల్వలకు నీటిని విడుదల చేయకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపారు. దీంతో బోర్ల నుంచి నీరు రాక పంటలు ఎండిపోయాయని వివరించారు. ఈ నేపథ్యంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ముందు నడిచి మండల స్థాయిలో రాజకీయాలకతీతంగా మహాధర్నా, ప్రదర్శన చేర్పాటు చేసినట్లు సుందరరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతారని పేర్కొన్నారు. సుమారు వెయ్యి మంది రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనే ఈ ప్రదర్శన ఉదయం 10 గంటలకు మొదలౌతుందన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలనే నినాదంతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు వివరించారు. పంటలకు నీళ్లివ్వాల్సిన సమయంలో స్థానిక ఎమ్మెల్యే అమెరికా పర్యటనకు వెళ్లడం రైతులకు శాపంగా మారిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఎండిన పంటలతో వచ్చి ప్రదర్శనలో పాల్గొనాలని సుందరరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, ఏల సుందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాసింగ్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ సభ్యులు కారుపోతుల భిక్షపతి, రైతు సమన్వయకమిటీ మాజీ కన్వీనర్ ఈదునూరి నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, డైరెక్టర్ కుతాటి నర్సింహులు, మండల నాయకులు జోగు సోమనర్సయ్య, జేరిపోతుల సాయిలు, తీగల సత్తయ్య, గండిపల్లి యాకయ్య, ఈరసరపు ఆగేషం, చింత యాదగిరి, చిలుపురం సోమయ్య, లొడంగి వెంకన్న, మండల యూత్ కన్వీనర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, నవీన్‌నాయక్, తాటిపల్లి మహేశ్, సుడిగెల హనుమంతు, అరుణ్, వేణు, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-332480

CHANGE OF NAME

★I, BURUGUGADDA JYOTHI W/o BURUGUGADDA UPENDER, R/o H-NO. 1-7-1550, Srinivas Nagar Colony, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist - 506001, T.G, have Changed my name from BOORAGADDA JYOTHI W/o BOORAGADDA UPENDAR TO BURUGUGADDA JYOTHI W/o BURUGUGADDA UPENDER. for all purposes
NTW-000

డాక్యుమెంట్స్ పోయినది

నేను, గుర్రం మమత W/o కీ॥శే॥ గుర్రం రమేష్, R/o ఇ.నెం. 1-5-935/5/3, సిటిజన్ కాలనీ, పాత అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్. మాయొక్క ఇ.నెం. 5-70/153, ప్లాట్ నెం. 153 పార్ట్, 150 చ.గ. గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 2471/2007 మరియు లింక్ డాక్యుమెంట్ నెం. 3024/1999 & 4693/2006 గలవి హన్మకొండ నుండి హైదరాబాద్‌కు పోయే క్రమంలో పోయినవి. దొరికినవారు దయచేసి పై అడ్రస్ నందు అందజేయగలరు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18 : స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని యుటీఎఫ్ జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ అయినందున ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజు, రాము, పూర్ణచందర్ పాల్గొన్నారు.

100 గ్రాముల గంజాయి పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18 : స్టేషన్ ఘన్‌పూర్‌లో గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జీ వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలోని తాటికొండ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానస్పదంగా వెళ్తున్న ఆపి తనిఖీ చేశారు. అతడి వద్ద 100 గ్రాముల గంజాయి లభించిందని సీఐ తెలిపారు. నిందితుడిని బుధవారం రిమాండ్‌కు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు.

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ చౌరస్తా, మార్చి 18 : పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, డీఈవో రమేశ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌బాషా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి జిల్లావ్యాప్తంగా 6238 మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తుతో 144 సెక్షన్‌ను అమలు చేస్తామన్నారు. పరీక్ష నిర్వహణ కోసం 41 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 41 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లు, 41 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు రెవెన్యూశాఖ అధికారులు, ఇద్దరు విద్యాశాఖ అధికారులు, మరో ఇద్దరు పోలీసుశాఖ అధికారులు ఉంటారన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, బెంచీలు, టాయిలెట్స్, నిరంతరం విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రం లోపల ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల (సీసీ కెమెరాలు) పని తీరును సరిచూసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి టీజీఎస్ ఆర్టీసీ ద్వారా బస్సు సర్వీసులు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకోవడానికి కంట్రోల్ రూమ్ నంబర్ 6304062768ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీజీఈ రవికుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ రామరాజు, జీసీడీవో గౌసియా బేగం, ఏఎంవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సంబురాలు

కుందారంలో బహుమతులందిస్తున్న అశోక్

ఖిలాషాపురం పాఠశాలలో టీచర్లతో విద్యార్థులు

లింగాలఘనపురం, మార్చి 18 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మోడల్‌స్కూల్‌లో విద్యార్థినులు నృత్యాలు ప్రదర్శించారు. కుందారం పాఠశాలలో 2023-2024లో పదో తరగతిలో ప్రతిభ చూపిన రిజ్వానాకు రూ.2 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన మానస, కావ్య, ఉషశ్రీకి రూ. వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహాన్ని కుందారానికి చెందిన దారం అశోక్ అందించారు. ఈ కార్యక్రమాల్లో మోడల్‌స్కూల్ ప్రత్యేకాధికారి సునీత, కుందారం హెచ్ఎం బిట్ల రవిశంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులు, వెంకటేశ్వర్లు, రజిత, రమాదేవి, కృష్ణవేణి, సుధారాణి, రాములు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు ఫేర్‌వెల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. స్కూల్ అసిస్టెంట్ రవీందర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.1,116 చొప్పున బహుమతి ఇస్తానన్నారు. సోషల్ స్కూల్ అసిస్టెంట్ పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, స్కేళ్లు అందించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ మాట్లాడుతూ పరీక్షలు పూర్తయ్యే వరకూ విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడారు. వైద్యుడు రమేశ్‌బాబు సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఎగ్జామ్ కిట్లు అందించారు. రిటైర్డ్ డిప్యూటీ డీఈవో మంగు జీవన్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, అంజిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లావణ్య, కేశిపెద్ది నర్సింహారాజు, మల్లారెడ్డి, యాదవరెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాస్‌రెడ్డి, పంచాక్షరి, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

వర్గీకరణతో చిరకాల వాంఛ నెరవేరింది : పల్లా

జనగామ చౌరస్తా, మార్చి 18 : మాదిగ, ఉపకులాల 30 ఏళ్ల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ చిరకాల వాంఛ నెరవేరిందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లా పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘమైన పోరాటం కలిగిన ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ ప్రాంత మాదిగ జాతి బిడ్డలే నాయకత్వం వహించడం, తెలంగాణ ప్రాంత బిడ్డలే వర్గీకరణను సాధించడం గర్వకారణమని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే సమయంలో శాసన సభలో తను కూడా ఓ సభ్యుడై ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానని ఎమ్మెల్యే పల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీఆర్ఎస్ నాయకులు కిశోర్, రాజశేఖర్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, కందుకూరి ప్రభాకర్, ఉడుగుల నర్సింహులు, జూకంటి శ్రీశైలం, ఉల్లెంగుల సందీప్, సతీశ్, రవీందర్ పాల్గొన్నారు.

ధర్మారావు మృతి తీరని లోటు : ఎర్ర